జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 25 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 300 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

# సైబరాబాద్‌లో వీకెండ్

## స్పెషల్ డ్రంక్ డ్రైవ్ 294 మందిపై కేసులు



**శేరిలింగంపల్లి, మే 24 (ప్రజాజ్యోతి):**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి ట్రాఫిక్ ×, జి హన్మంతరావుతెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 294 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.255 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,34 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---244 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 30 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,20 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (18.05.2026--23.05.2026) లో మొత్తం156 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో10 మందికి జరిమానా, జైలు శిక్ష,01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,145 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.




# ఉప్పల్ పోలీస్ సిబ్బంది సన్మానించిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు





**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :**

ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) -7 మ్యాచ్‌ల సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ఉప్పల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి, మధు, హెడ్ కానిస్టేబుల్ జంగయ్యలను సన్మానిస్తూ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి , ఉప్పల్ జోన్ డీసీపీ సురేష్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీ వెంకట్ రెడ్డి ఎస్ హెచ్ ఓ రామలింగారెడ్డి , డీ ఐ రవికుమార్ , పాల్గొన్నారు. అలాగే సనరైజర్స్ హైదరాబాద్ క్రికెటర్లు అభిషేక్ శర్మ పాల్గొని పోలీసుల సేవలను అభినందించారు. మ్యాచ్‌ల సందర్భంగా భారీ సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ఎకో టౌన్ (డంపింగ్ యార్డ్)ను నిలిపివేయాలంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి

## ప్రజాభీష్టం మేరకు చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ ను కోరిన చామల

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 24 (ప్రజాజ్యోతి)**

ప్రజా జీవన ప్రమాణాలకు విరుద్ధంగా నిర్మించే ఏకో టౌన్ డంపింగ్ యార్డ్‌ను నిలిపివేయాలని కోరుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఆదివారం పలు గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు కలిసి ప్రాజెక్టు కి వ్యతిరేకంగా చేసిన గ్రామ పంచాయితీ లు చేసిన తీర్మాన కాపీలు తో పాటుచామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడతు రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాల గ్రామ రెవెన్యూ సర్వే నెం. 268లో చేపట్టబోయే ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేయాదానికి ప్రభుత్వ యంత్రంగా దృష్టి కి తీసుకువెళ్లాలని కలెక్టర్కు సూచించారు.పచ్చని పొలాల్లో ఈ డంపింగ్ యార్డ్ నిర్మించడం వల్ల సమీప గ్రామాలు కాలుష్యమయమై, ప్రజలు అనారోగ్యం బారిన పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సుమారు 10 గ్రామాలకు పైగా ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎంపీ తెలియజేసారు.గ్రామస్థుల సమస్యను, ఆందోళనను శ్రద్ధగా విన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఆయన అక్కడికక్కడే జిల్లా కలెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు.స్థానిక ప్రజలనుండి వ్యతిరేకత వస్తున్నందుకు ఈ ప్రాజెక్టు వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు. ఎంపీ సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో మాట్లాడడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బండరావిరాల గ్రామ సర్పంచ్ శ్రీ కందికంటి విజయ్ కుమార్,పిగిలిపురం సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి, బండరావిరాల ఉప సర్పంచ్ శ్రీ దూస శంకర్ ముదిరాజ్, చిన్నరావిరాల బీజేపీ నాయకులు గోమారపు కొండల్ రెడ్డి,బండరావిరాల వార్డ్ సభ్యులు శ్రీ కన్నె భరత్ యాదవ్,గ్రామ యువజన నాయకులు శ్రీ గుండ్ల సతీష్ యాదవ్, శ్రీ బుద్ధుల రాజు, శ్రీ ఒంగూరి రమేష్ పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణపై మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు

## రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**బోయిన్ పల్లి,మే24.(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఎర్రమంజిల్‌లోని సివిల్ సప్లయ్స్ భవన్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తదితరులు కూడా హాజరయ్యారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్‌తో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. తేమ శాతం, తరుగు పేరుతో రైతులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వమని, ధాన్యం కొనుగోలు అనంతరం 48 గంటల్లోపు మద్దతు ధర రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి కోరారు.



## ఆరోగ్య భద్రత... ఆరోగ్య భరోసానిచ్చేది సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ.




**కుత్బుల్లాపూర్ మే 24(ప్రజా జ్యోతి ):** అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సూరారం డివిజన్ కు చెందిన కె.ఎస్.ఎస్ ప్రఫుల్లా కుమారి కేరాఫ్ కె. జయప్రకాశ్ రావు రూ.50,000/-(యాభై వేల రూపాయలు) మంజూరు కాగా... సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధికి చెందిన చిక్క శ్వేత తండ్రి చిక్క శ్రీనివాసులుకు రూ.1,50,000/- (ఒక లక్షా యాభై వేల రూపాయలు) మంజూరు కాగా.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండి. సిద్దిక్ నాయకులు కోల శ్రీకాంత్ ముదిరాజ్, లక్ష్మణ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ మే 24(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి జీడిమెట్ల గ్రామం హనుమాన్ క్రికెట్స్ గ్రౌండ్స్ లో పందు,సంతు మరియు యూసఫ్ నిర్వహించిన వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొని యువత చదువుతో పాటు క్రీడలలో కూడ ఉత్సాహంగా పాల్గొనాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, చక్రి,అరవింద్, సతీష్, రాజు, సందీప్ గౌడ్, పాపయ్య, అంజయ్య, వీరేశం, క్రాంతి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో బి ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ సన్నహక సమావేశం

మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ట నాగేశ్వరరావు



**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూనం భవన్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మెంబర్‌షిప్ సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు



సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయా లని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , పసుల ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముత్యాల నర్సిములు, స్థానిక నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విష్ణు డిజిటల్స్ పదవ వార్షికోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** విష్ణు డిజిటల్స్ 10వ వార్షికోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు ఉప్పల్ భాగయత్ హెచ్ఎండీఏ




లేఅవుట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గత పదేళ్లుగా డిజిటల్ ప్రింటింగ్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విశ్వసనీయతను సంపాదించిన విష్ణు డిజిటల్స్ సంస్థ మరిన్ని విజయాలను సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత మక్తాల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తమ ప్రయాణానికి సహకరించిన ప్రతి కస్టమర్, మిత్రులు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రం శి వాలయం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** హరిహర క్షేత్రం ఆవరణలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందజేశారు.కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఆధ్యాత్మిక సేవల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలపై కూడా నిర్వాహకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 27న కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

- ఏర్పాట్లను పర్యవేక్షించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్






**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. మంత్రి రాకను పురస్కరించుకొని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పర్యటన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. కైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను, ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఇళ్లకు సంబంధించిన పత్రాలను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అధికారికంగా అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు, పార్టీ నాయకులకు సూచనలు చేశారు. మంత్రి రాక సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు శ్రీ హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో బండి రమేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమ్మేళనం, ర్యాలీలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. మంత్రి పర్యటనతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# ఎల్లమ్మబండలో నేడు ఘనంగా హిందూ సమ్మేళనం

- జన్మభూమి కాలనీలో సాయంత్రం 5:30 గంటలకు నిర్వహణ
- హిందూ సమాజ ఐక్యతకు పిలుపునిచ్చిన నిర్వాహకులు



**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతంలోని జన్మభూమి కాలనీలో నేడు సాయంత్రం 5:30 గంటలకు హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షుడు బి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యారణ్యం వేదపాఠశాల వ్యవస్థాపకులు మడుగుల శశి భూషణ శర్మ సోమయాజి హాజరుకానున్నారని వెల్లడించారు. హిందూ నాయకురాలు లావణ్య చౌదరి ఈ కార్యక్రమానికి హిందువులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ "ధర్మాన్ని రక్షించే వారిని ఆ ధర్మమే రక్షిస్తుంది" అనే భావనతో ప్రతి హిందువు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కులాలు, ప్రాంతాలు, రాజకీయ పార్టీలు వేరైనా మనమంతా హిందువులమే అనే ఐక్యతా భావంతో జీవించినప్పుడే దేశాన్ని, ధర్మాన్ని, దేవాలయాలను కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. హిందూ సమాజం పట్ల ప్రతి ఒక్కరిలో గౌరవభావం, అంకితభావం పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజ ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందువులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. రామ్ మోహన్, కె. యాదగిరి, ఎం. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రంలో కోటిలింగాల ప్రతిష్ఠ మహోత్సవం







- లింగాల ఏర్పాటుకై కరపత్ర ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం సన్నిధిలో జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు వారి దివ్య ఆశీస్సులతో కోటిలింగాల స్థాపన కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా ఆదివారం లింగాల బుక్కింగ్ కర్రపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఏమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి ఆవిష్కరణ చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రాజకీయాలకు అతీతంగా నాయకులు అందరూ ఆలయ నిర్మాణాన్నికి సహకరించాలని అన్నారు.ఆలయపునర్నిర్మాణంలో భక్తులు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే అన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ అష్టోత్తర 108 లింగాలకు 2116/- రూ. సహస్ర 1008 లింగాలకు 21116/- రూ. చెల్లించి కోటిలింగాల స్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని ఆ భగవంతుడి కృపకు పాత్రులు కావాలని భక్తులకు తెలిపారు. కోటిలింగాల స్థాపన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు బన్నాల ప్రవీణ్, ఆలయ మాజీ ప్రధాన కార్యదర్శి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్ ఎలక్ట్రానిక్) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్,ఆలయ కమిటీ ప్రతినిధులు బూరుగల రమేష్ గౌడ్, జెల్లీ మొహన్, అమృత లావు, గోనె అంజయ్య, దేవసాని బాలచందర్, చాతరాసి సిధిరాజు, పాల్వంచ విఠల్, జయధీర్, కొంపల్లి రవీందర్, దేవుల పురుషోత్తం, ఆర్.బలరామ్,గూడ శ్రీశైలం, కావాలి నరసింహ,కొంగరి రామచంద్రర్,మాస శేఖర్,బోడ విద్యాసాగర్,శామీర్ పేట చంద్రయ్య, గుర్రాల మల్లేష్, పల్లె నర్సంగ్ రావు,ఈరేల్లీ రవీందర్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఓర్సు శేఖర్, సీకూరీ కృష్ణ, అకిటి బాల్ రెడ్డి, అనసూయ రెడ్డి, వాసు, గజ్జల సత్యరాజ్, మడిపడేగ శ్రీనివాస్, రవీందర్ గౌడ్, జల్లీ ప్రశాంత్ , శ్రీనివాస్, వంశీ, మార్వాడీ అసోసియేషన్ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎన్కేఎన్ఆర్ గార్డెన్‌లో కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు

కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ భారీ కార్యకర్తల సమావేశం... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యకర్తల సమావేశాల్లో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 మే 25వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు కూకట్‌పల్లిలోని ఎన్కేఎన్ఆర్ గార్డెన్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు కె. నవీన్ కుమార్, శంభీపూర్ రాజుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, పార్టీ ముఖ్య నేతలు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. పార్టీ బలోపేతానికి కీలక సమావేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత విస్తృతంగా చేపట్టేందుకు ఈ సమావేశం వేదిక కానుందని నాయకులు పేర్కొంటున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఈ సమావేశంపై భారీ ఉత్సాహం నెలకొంది.

## పొద్దుతిరుగుడు కొనుగోలుకై ప్రభుత్వం అనుమతి

- హర్షం వ్యక్తం చేసిన పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి



**తలకొండపల్లి,మే 24 (ప్రజాజ్యోతి):** పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై తలకొండపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి మాట్లాడుతూ..ఈ నెల 5వ తేదీ నుంచి ప్రొద్దుతిరుగుడు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఎంపీ మల్లు రవి,ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి విన్నవించడంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు.ప్రొద్దుతిరుగుడు కొనుగోలుకు ఆమోదం తెలపడం గొప్ప విషయమన్నారు.రైతుల కోసం 20 రోజులుగా ప్రొద్దుతిరుగుడు కొనుగోలు కోసం పడ్డ కష్టం ఫలించిందని తెలిపారు.రైతు శ్రేయస్సు కోసమే పని చేస్తున్నానని,రైతన్నలకు మేలు చేయడం నా లక్ష్యమని కేశవ రెడ్డి పేర్కొన్నారు.పడకల్ గ్రామంలో ప్రొద్దుతిరుగుడు కొనుగోలు కొనసాగుతాయని చెప్పారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి గట్ల కేశవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఘనంగా ప్రారంభమైన
# “శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్

**– ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ బొటానికల్ గార్డెన్ రోడ్ వద్ద నూతనంగా నిర్మితమైన “శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్”, “శుభమ్ గ్రాండ్ టేక్ ఏ వే అండ్ కేటరింగ్” సంస్థల ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి డా. యాళ్ళ వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె. లక్ష్మణ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో–ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత నాయకుడు రవణం స్వామి నాయుడు పాల్గొన్నారు.“

**యువ పారిశ్రామికవేత్తలకు మా పూర్తి ప్రోత్సాహం”**



ఈ సందర్భంగా జనసేన నాయకుడు ప్రేమ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఒకేచోట ఆతిథ్యం, విందు, వినోదం, కుటుంబ వేడుకలకు అవసరమైన సమగ్ర సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ సంస్థలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో ముందుకు రావడం స్థానిక ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ “శుభమ్ గ్రాండ్” సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పోలెబోయిన గోపి కృష్ణ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రారంభోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు

**– చిర్ర రవీందర్ యాదవ్ బి ఆర్ ఎస్ నాయకులు**

**శేరిలింగంపల్లి,మే 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జిగా నియమితులైన శంబిపూర్ రాజు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు,శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి,ప్రతి డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కలిసి పనిచేయాలని చర్చించారు.ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు రావాలని,పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ





సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలని అభిప్రాయపడ్డారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ,కార్యకర్తల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మిద్దెల మల్లారెడ్డి, గణేష్ రెడ్డి,బాబూమోహన్, మల్లేష్,యువ నాయకులు మాజిద్,సంతోష్, జువేడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి ఇచ్చే పరిశ్రమలు కావాలి.. డంపింగ్ యార్డ్ వద్దు

**– కొత్తూర్ మండల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్ షైక్ హనీఫ్**

**– సిద్దాపూర్ రెవెన్యూలో డంపింగ్ యార్డు ఏర్పాటు ప్రజావ్యతిరేకత నిర్ణయం**

**నందిగామ, మే 24(ప్రజాజ్యోతి):** సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కొత్తూర్ మండల కోఆర్డినేటర్ షైక్ హనీఫ్ స్పష్టం చేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో సుమారు 330 ఎకరాల భూమిని సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందని గుర్తు చేశారు. పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని రైతులు, నిరుద్యోగ యువకులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వార్తలు తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, పర్యావరణ



సమతుల్యత దెబ్బతినడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ భూములు, పశుసంపద, గ్రామీణ జీవన విధానం మొత్తం ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులు తమ భూముల విలువ తగ్గిపోతుందనే భయంతో ఉన్నారని, యువత మాత్రం పరిశ్రమల ద్వారా రావాల్సిన ఉపాధి అవకాశాలు కోల్పోతామనే ఆవేదనలో ఉన్నారని తెలిపారు. సిద్దాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పరిశ్రమలను స్వాగతిస్తారని, కానీ కాలుష్యానికి కేంద్రంగా మారే డంపింగ్ యార్డును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోరని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రజాభిప్రాయాన్ని గౌరవించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేసి, ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను విస్మరించి ముందుకు వెళితే గ్రామాలన్నింటినీ ఏకం చేసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## కొత్తూరులో హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

**పార్టీలకతీతంగా అందరూ హాజరు కావాలి**

**సామాజికవేత్త తుప్పర రవీందర్**



**కొత్తూర్ మే 24 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గల పెంజర్ల రోడ్ బండారి గ్రౌండ్లో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న భారీ బహిరంగ హిందూ సమ్మేళనం సభ కోసం కొత్తూరు ఉప మండలం పరిధిలోని ఇన్ముల్ నర్వ, రంగాపూర్,కొత్తూరు,స్టేషన్ తిమ్మాపూర్ ,తిమ్మాపూర్ ,కుమ్మరిగూడ,అక్కివేనిగూడ, తాళ్లగూడ ,మల్లాపూర్, మల్లాపూర్ తాండ,కొత్తూరు తండాల ప్రజలు పార్టీలకతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సామాజికవేత్త తుప్పర రవీందర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందూ ధర్మం హిందూ సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు చాటిసపడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# తేల్చుకుందాం తేల్చుకుందాం.. చావో రేవో తేల్చుకుందాం

**గ్రామ ప్రజల ఆరోగ్యం కంటే పదవులు ఏం ముఖ్యం కాదు**

**డంపింగ్ యార్డ్ రద్దు చేయకుంటే సర్పంచ్ పదవి కైనా రాజీనామాకు సిద్ధం**

**పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ హెచ్చరిక..**

**దీనివల్ల యువకులకు పెళ్లిళ్లు కావడం లేదు..**

**పశువులు పాలు ఇవ్వడం లేదు..**

**మూడు మండలాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి..**




**కొత్తూర్ మే 24 (ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజల ఆరోగ్యం కంటే పదవులు ఏం ముఖ్యం కాదని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ హెచ్చరించారు.మూడు మండలాల మధ్య ప్రమాదకరంగా మారి గ్రామీణులను తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్న కొత్తూరు మండలం సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే అక్కడి నుంచి తొలగించాలని సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు. సిద్దాపూర్ వద్ద డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ పలువురు సర్పంచులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు, కేశంపేట, మహేశ్వరం పరిధిలో 50వేల మంది ప్రజలు ఈ డంపింగ్ యార్డ్ కారణంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు కూడా అవస్థలు పడుతున్నారని, పశువులు పాలు ఇవ్వని పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా యువకులకు ఇక్కడి డంపింగ్ కాలుష్యం కారణంగా తల మీద జుట్టు ఊడిపోయి పిల్లనివ్వని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇక్కడి డంపింగ్ యార్డ్ లో తరచూ పొగ కారణంగా రోగాలు వస్తున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టించుకుని వెంటనే ఇక్కడి నుంచి డంపింగ్ యార్డ్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే చుట్టుముట్టు గ్రామాలే సర్పంచ్ లు అందరూ మూకుమ్మడిగా రాజీనామా చేస్తారని హెచ్చరించారు

## హెచ్ఎంటి నగర్ లో 40 లక్షల రూపాయల తో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన.**



**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** హెచ్ఎంటి నగర్ లో ఇదివరకే 70 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు పూర్తికావొచ్చాయి వెంటనే ఈ 40 లక్షల రూపాయల సిమెంటు రోడ్లు కూడా ప్రారంభించడం జరిగింది. ఇదే కాకుండా ఇంకా మిగిలిన రోడ్లు ఏమైనా కొత్తగా వేయవలసినవి ఉంటే తక్షణమే తెలియజేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు. హెచ్ఎంటి నగర్ చెరువు కాళీ చేయడం పట్ల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుచ్చయ్య రామ్ కోటేశ్వరరావు యాదగిరి రెడ్డి బాల్రెడ్డి నరసింహారెడ్డి రామారావు నరసింహ వెంకటేశ్వర్లు గోపాల్ రెడ్డి వీరాంజనేయులు సంతోష్ వెంకయ్య నారాయణ బాబు జగన్మోహన్ రెడ్డి గంగారెడ్డి కుమార్ బారాస నాయకులు సాయిజెన్ శేఖర్ మేకల ముత్యం రెడ్డి మేడల మల్లికార్జున్ గౌడ్ కట్ట బుచ్చన్న గౌడ్ వనం జయరాజ్ నరసింహ హనుమంతు సుగుణాకర్ రావు యాదయ్య సంఖ్యలో పాల్గొన్నారు



## ఉప్పల్ మిని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

**– అలరించిన కూచిపూడి నృత్యం, కర్ణాటక గాత్ర కచేరి,**

**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ప్రతిమ శశిధర్ శిష్య బృందం చే కర్ణాటక గాత్ర కచేరి అలరించింది. గణేశ స్తోత్రాలు,





అమ్మ వారి కీర్తనలు, అన్నయ్య సంకీర్తనలు ఆలపించారు. శివాని భాగవతుల శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో బ్రహ్మాంజలి, జతిస్వరం, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, ముద్దుగారే యశోద, తిల్లాన అంశాలను కళాకారులూ వినీల, వినూత్న, నిత్యశ్రీ, సహస్ర, అన్విత లు ప్రదర్శించి మెప్పించారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,మే 24 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పులికంటి పెద్ద పెంటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల పరమపదించారు.ఈ విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వారికి ప్రగాఢ సానుభూతి తెలయజేస్తూ భరోసా ఇవ్వడం జరిగింది.అనంతరం వారికి తక్షణ సహాయంగా రూ.10వేల రూపాయలు బాధిత కుటుంబానికి చెందిన పెంటయ్య భార్య ఎల్లమ్మకి అందజేయడం జరిగింది.అలాగే గ్రామానికి చెందిన పోతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి ఒక వెయ్యి రూపాయలతో మెత్తంగా రూ.11 వేల రూపాయలు బాధిత కుటుంబానికి ఆదివారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి,కాసు వెంకటరెడ్డి,జగన్మోహన్ రెడ్డి,యలమంద రెడ్డి,రాంచంద్రారెడ్డి,ప్రతాప్ రెడ్డి,వెంకటయ్య,లక్ష్మయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన పూజారి



**చేవెళ్ల, మే 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని మహేందర్‌రెడ్డి మెడికల్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంజమ్మకు అత్యవసరంగా రక్తం అవసరమని సోషల్ మీడియా గ్రూపుల్లో సమాచారం షేర్ చేశారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు, పూజారి శ్రీపాదు వెంటనే స్పందించారు. స్వయంగా ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో ముందుకు వచ్చి సహాయం చేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పూజారి శ్రీపాదు చేసిన సేవను స్థానికులు అభినందిస్తూ ప్రశంసించారు.

## జూన్ 1 నుంచి రైతులకు జనుము విత్తనాలు

**– 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేత**

**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని అర్హులైన రైతులకు జూన్ 1 నుంచి జనుము విత్తనాల పంపిణీ చేపట్టనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే పలువురు రైతుల నుంచి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను స్వీకరించి పరిశీలన చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 25 నుంచి గ్రామాల వారీగా రైతు వేదికల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ విధానం ప్రకారం విత్తనాలను అందజేయనున్నట్లు తెలిపారు. జనుము విత్తనాల పూర్తి ధర రూ.15,550 కాగా, 50 శాతం సబ్సిడీ కింద రైతులు రూ.7,775 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. 40 కిలోల విత్తనాల ధర రూ.3,110గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు అవసరమైన ధ్రువపత్రాలతో గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ఉత్సాహంగా 'హ్యాపీ సండే' కార్యక్రమం






**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఆదివారం చేవెళ్ల మోడల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన "హ్యాపీ సండే" కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మునిసిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామూహిక యోగాసనాలు, శారీరక వ్యాయామాలు చేపట్టారు. నిత్య జీవితంలో ఆరోగ్యం, శారీరక శ్రమ ప్రాధాన్యతను కమిషనర్ బి. యాదగిరి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థుల కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కరాటే మాస్టర్ల పర్యవేక్షణలో బాలబాలికలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, స్థానికులు చప్పట్లతో అభినందించారు. కార్యక్రమానికి హాజరైన పిల్లలకు పండ్లు, మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమాలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని చైర్‌పర్సన్ సమత వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, కరాటే మాస్టర్లు, తల్లిదండ్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధినిచ్చే పరిశ్రమలు కావాలి..
## కాలుష్యం వచ్చే డంపింగ్ యార్డ్ మాకొద్దు

**పచ్చని పల్లెల్లో కాలకోట విషం**

**భూగర్భ జలాలు విషపూరితమవడంతో పాటు చర్మ వ్యాధులు రావడం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి**



**కొత్తూర్ మే 24 (ప్రజా జ్యోతి):** ఉపాధినిచ్చే పరిశ్రమలు కావాలి.. కాలుష్యం వచ్చే డంపింగ్ యార్డ్ మాకొద్దు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇది కేవలం ఒక ఊరి సమస్య కాదని,ఈ ప్రాంత భవిష్యత్తుకు మరియు పర్యావరణానికి సంబంధించిన కీలక అంశమని ఆయన పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే ప్రమాదకర పరిణామాలను వివరించారు. ముఖ్యంగా ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ప్రాంతం నుండి వర్షపు నీరు నేరుగా పక్కనే ఉన్న స్థానిక గొట్టె చెరువులోకి చేరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీని వల్ల అక్కడి నుండి గొలుసుకట్టు చెరువులైన కోళ్ల పడకల్, కల్వకోల్,పాలమాకుల్ చెరువులు పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కాలుష్యం కారణంగా కేవలం నీరు మాత్రమే కాకుండా,ఆ చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవనాధారం దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కోట్లాది రూపాయల విలువైన, బంగారం లాంటి భూములను చెత్తమయం చేయడం దారుణం అని తెలిపారు.జవహర్ నగర్ తరహాలో సిద్ధాపూర్ మరియు పరిసర గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకోకముందే మేల్కోవాలి అని ఆయన కోరారు.మన పొలాలు,భూగర్భ జలాలు విషతుల్యం కాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.ఈ డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా, పర్యావరణానికి నష్టం కలగని ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా మండల,జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు,సర్పంచులు తక్షణమే స్పందించి, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్
## తండ్రిని పరామర్శించిన ముద్దం నరసింహ యాదవ్



**. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న మాజీ కార్పొరేటర్**

**బోయినపల్లి,మే24.(ప్రజా జ్యోతి):** అస్మత్‌పేట్ 264వ డివిజన్ మెయిన్ రోడ్‌లోని ట్రినిట్రీ అపార్ట్‌మెంట్ నివాసి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తండ్రిగారు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం కోలుకుని ఇంటికి చేరుకున్నారు.ఈ నేపథ్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మట్టి శ్రీనివాస్, మక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పాయె.. భూభారతి
# వచ్చే అయినా తిప్పలు తప్పలే?


**– రైతుల బాధను పట్టించుకునే పరిస్థితి లేదా.?**

**– నిషేధిత జాబితాలో ఉన్న భూముల పరిస్థితి ఏంటి.?**

**– ఆదిభట్ల మాజీ సర్పంచ్ ఈ సి శేఖర్ గౌడ్..**

**– నిషేధిత జాబితాను తొలగించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి**

**ఇబ్రహీంపట్నం మే 24 ప్రజాజ్యోతి:** రాష్ట్రలో ప్రజల మద్దతుతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న రైతుల కష్టాలు మాత్రం తీరడం లేదని ఈసీ శేఖర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి కొట్లాడుతానని రైతులకు ఏ కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని తెలిపిన సందర్భంలో, రైతుల కష్టాలు మాత్రం తీరడం లేదని శేఖర్ గౌడ్, ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పట్టా భూములలోని కొన్ని సర్వే నెంబర్లు.. గత ప్రభుత్వం ధరణితో నిషేధిత జాబితాలో పెట్టడం జరిగింది. నాటి నుంచి రైతులు తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని పలుమార్లు అర్జీ పెట్టుకున్న అధికారులు కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతిగా పేరు సంపాదించుకున్న సందర్భంగా రైతుల కష్టసుఖాలలో ఉండాలని ఆయన కోరారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను అందులో నుంచి తొలగించి, రైతుల భూ పాసుబుక్కులలో తిరిగి చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.



**ధరణి పోయిన దరిద్రం మారలేదని రైతుల ఆవేదన....**

ధరణిని తీసి బంగాళాఖాతంలో పాతరేసిన రైతుల దరిద్రం మాత్రం మారలేదని, ధరణితో నిషేధిత ప్రాంతాల్లో ఉన్న భూములను, ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని రైతుల కష్టాలు తీరడం కష్టమేనా ధరణి దరిద్రం పోయిన రైతుల దరిద్రం మాత్రం తీయడం లేదని రైతులు ఆవేదనకు లోనవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి, రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు మేలు జరిగేలా చూడాలని ఈసి శేఖర్ గౌడ్, ఎమ్మెల్యేను కోరారు.

**రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని నిరూపించుకోవాలి..**

గత ప్రభుత్వం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో నాటి నుంచి రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకపోయింది. రైతులకు ఏదైనా ఆపద వస్తే అమ్ముకొని కష్టాలను తీర్చుకునే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఆవేదన గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల కష్టాలు తీర్చడానికి నిషేధిత జాబితాలో ఉన్న భూ సర్వే నెంబర్లను తొలగించి రైతుల భూ పాస్ పుస్తకాలలో చేర్చి, రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని నిరూపించాలని ఈ సీ శేఖర్ గౌడ్ మామ, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి







**– రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు**

**ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు!**

**రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నాం**

**ఇబ్రహీంపట్నం మే 24 ప్రజాజ్యోతి:** రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
ఆదివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము,జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.

అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్– గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, సిపిఓ సౌమ్య, పిడి మెప్మా వెంకట నారాయణ, డీఎంహెచ్ఓ స్వర్ణ కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ లో కరెంట్ లోవెల్టేజ్
## సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులు

**– భేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మే 24 (ప్రజాజ్యోతి):** నేతాజీ నగర్ కాలనీలో కాలనీ అభివృద్ధిలో భాగంగా కాలనీలో ప్రజలు లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ విద్యుత్ శాఖ అధికారులను కలిసి సమస్యను వినతిపత్రం ద్వారా తెలిపారు.అధికారులు వెంటనే స్పందిస్తూ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. నేతాజీ నగర్ కాలనీలో కరెంట్ లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికై విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ద్వారా విన్నవించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ నేతాజీ నగర్ కాలనీలో కొత్త ట్రాన్స్ఫారం మరియు పాత ట్రాన్స్ఫారాలకు మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది. నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, సాయిబాబా ఆలయం ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ, వెంకటేష్ మేస్త్రి, ఎండి ఇక్బాల్, మనోజ్ ముదిరాజ్. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ నారాయణరెడ్డి, కరెంట్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు, లైన్మెన్ చరణ్ సింగ్ నాయక్, లైన్మెన్ రమేష్, లైన్మెన్ రవి నాయక్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి నూతన ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు--బ్రీజా కారు ఢీ

**– ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావడంతో తప్పిన పెను ప్రమాదం**



**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ గ్రామ సమీపంలోని యూటర్న్ వద్ద ఆదివారం ఆర్టీసీ బస్సు, బ్రీజా కారు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి చేవెళ్లకు వస్తున్న మైదిపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళ్తున్న బ్రీజా కారు (ఎ+ 09 జ 8589)ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. ఢీకొన్న వెంటనే కారులో ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఘటనలో బస్సు, కారు పాక్షికంగా దెబ్బతిన్నాయి. బస్సులో ప్రయాణికులు ఉన్నప్పటికీ ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న చేవెళ్ల పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కారులో గాయపడిన వారిని అంబులెన్స్‌లో చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులను మరో బస్సులో పంపించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్



- జీవన్‌గూడలో నీటి సమస్య పరిష్కారానికి నూతన మోటార్ ఏర్పాటు

**మొయినాబాద్, మే 24 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జీవన్‌గూడ గ్రామంలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ వెంటనే స్పందించారు. గత కొద్ది రోజులుగా గ్రామంలో నీటి సరఫరా సరిగా లేకపోవడంతో ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు, వృద్ధులు గంటల తరబడి నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ సమస్యపై "ప్రజా జ్యోతి"లో వచ్చిన వార్తను గమనించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నీటి సరఫరా మెరుగుపడేందుకు నూతన మోటార్ ఏర్పాటు చేయించారు. మోటార్ ఏర్పాటు పనులను స్వయంగా పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై గ్రామంలో తాగునీటి సమస్య తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ తెలిపారు.


ప్రజాజ్యోతి
24 May 2026 - Page 1

జీవన్‌గూడలో తీవ్ర నీటి ఎద్దడి..
ట్యాంకర్లతో ఎన్ని రోజులు?

ఇంటి పన్నులు వసూలు చేసే అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోవట్లేదని ఆవేదన
శాశ్వత నీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తుల డిమాండ్

మొయినాబాద్, మే 23 (ప్రజా జ్యోతి)

# మోండా డివిజన్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ పర్యటన





. సెకండ్ బజార్‌లో ప్రజా సమస్యల పరిశీలన -- డ్రైనేజీ, రోడ్లకు శాశ్వత పరిష్కారం హామీ

**బోయిన్ పల్లి,మే24.(ప్రజా జ్యోతి):** నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం మోండా డివిజన్ ముత్యాలమ్మ గుడి సెకండ్ బజార్ ప్రాంతంలో విస్తృతంగా బస్తీ పర్యటన చేపట్టారు. అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి వీధి వీధినా కాలినడకన పర్యటించిన ఎమ్మెల్యే, స్థానిక ప్రజల సమస్యలను వారి మాటల్లోనే విని తెలుసుకున్నారు.ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.అనంతరం బస్తీ వాసులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే నవ కంటోన్మెంట్ నిర్మాణానికి తొలి మెట్టని పేర్కొన్నారు .క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన అనంతరం సెకండ్ బజార్‌లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చొరవపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకున్న అధికారులు, ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ బస్తీ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, వైష్ణవి యాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మహా సభ ఘన విజయం







- మహిళా రిజర్వేషన్ అమలు కోసం ఉద్యమానికి సిద్ధమైన మహిళా కాంగ్రెస్
- పెరిగిన ఇంధన ధరలు, కేంద్ర విధానాలపై పోరాటానికి తీర్మానం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన నాయకురాళ్లు

**మొయినాబాద్ :మే 24 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి మహిళా మహా సభ ఘనవిజయవంతంగా జరిగింది. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ మహిళల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల్లో 33 శాతం మహిళలకు కేటాయించాలని, మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా సార్ పేరిట ఓటర్ల తొలగింపుకు ప్రయత్నిస్తే మహిళా కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళా కాంగ్రెస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకురాళ్లు స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతూ స్వదేశీ పేరుతో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.

అనంతరం టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. రాష్ట్ర నాయకత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తమకు అందిస్తున్న ప్రోత్సాహానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.

## డిపాజిట్లపై బీవోఐ వడ్డీ పెంపు




**ముంబై :** బ్యాంక్ ఆఫ్ ఇండియా(బీవోఐ) డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. రూ.3 కో ట్ల లోపు ఏడాది నుంచి మూడేండ్ల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేటును పెంచిం ది. దీంతో ఏడాది నుంచి రెండేండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేటు 6.50 శాతానికి పెంచిన బ్యాంక్.. రెండేండ్ల నుంచి మూడేండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీని 6.60 శాతంగాను, అలాగే మూడేండ్లలోపు డిపాజిట్లపై వడ్డీని 6.70 శాతానికి సవరించింది. సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 -0.65 శాతం వడ్డీని చెల్లించనున్నది.

## సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

- మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల
- ఏడో రోజుకు చేరిన వీవోఏల సమ్మె



**చేవెళ్ల మే 24(ప్రజా జ్యోతి):** వీవోఏల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని మండల మహిళా కార్యాలయం ఎదుట వీవోఏల సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏల మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో మహిళా సంఘాల కోసం పని చేస్తున్న వీవోఏలను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించడం, గ్రామ సంఘాల లావాదేవీలను యాప్‌లలో నమోదు చేయడం, బ్యాంకు లింకేజీలు, రుణాల పంపిణీ, ఎంఎస్ఎంఈ నమోదు, శ్రీనిధి రుణాలు, ఎన్‌పీఏ రికవరీ, ఇందిరమ్మ చీరల పంపిణీ తదితరంగా 30కిపైగా పనులు చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో వీవోఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ పనిని గుర్తించడం లేదని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సలహాదారుడు చంద్రశేఖర్, మండల కోశాధికారి రావుల జ్యోతి, వీవోఏలు హేమలత, కవిత, స్వప్న, శిరీష, సుమలత, మంజుల, సుజాత, శంకర్, అమృత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి సకాలంలో సహాయం చేసిన ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసలు

. బేగంపేట్ ప్లాజా జంక్షన్ వద్ద మానవతా సేవ -- ఏసీపీ శంకర్ రాజు అభినందనలు





**బోయిన్ పల్లి, మే 24.(ప్రజా జ్యోతి):** బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్లాజా జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎస్ఐ కె. దేవిదాస్, ఏఆర్‌పిసి 49 తులసిరామ్, హెచ్‌జి 4403 ఎన్. జగన్ మోహన్‌లు ఓ ద్విచక్ర వాహనం మరియు బస్సు మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. ఏపీ24ఏఏ4961 నంబరు గల ద్విచక్ర వాహనం నడుపుతున్న జి. రాజు (30) ప్రమాదంలో కుడికాలికి తీవ్ర రక్తస్రావ గాయాలపాలయ్యాడు. ప్రమాదాన్ని గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని సురక్షిత ప్రాంతానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ట్రాఫిక్ సిబ్బంది చూపిన సమయస్ఫూర్తి, మానవతా దృక్పథం, సేవాభావాన్ని అభినందిస్తూ మల్కాజ్‌గిరి--త్రిముల్‌ఘేరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు వారిని సిబ్బంది సమక్షంలో శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు.అధికారులు, సిబ్బంది అందరూ ఇదే విధమైన అప్రమత్తత, నిబద్ధత మరియు ప్రజా సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు.

## బచావో బచావో.. సిద్దాపూర్ బచావో

పిల్లల ప్రాణాలు కాపాడుదాం.. రాకాసి డంపింగ్ యార్డ్ తరిమేద్దాం
డంపింగ్ యార్డ్ రద్దు చేయకుంటే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తా
సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ హెచ్చరిక



**కొత్తూర్ మే 24 (ప్రజా జ్యోతి):** పిల్లల ప్రాణాలు కాపాడుదాం.. రాకాసి డంపింగ్ యార్డ్ తరిమేద్దామని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ..వివాదాస్పద నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకపోతే, తమ సర్పంచ్ పదవికి రాజీనామా చేయడానికి కూడా వెనకాడేది లేదని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి అత్యంత ఘాటుగా అల్టిమేటం జారీ చేశారు.బచావో బచావో.. సిద్దాపూర్ బచావో "మా గ్రామం మా బాధ్యత.. ఇది చెత్త వేసే స్థలం కాదు" అంటూ రైతులు ,యువత, మహిళలు, వృద్ధులు రోడ్లపైకి వస్తున్నారు. డంపింగ్ యార్డ్ కనుక వస్తే భూగర్భ జలాలు విషతుల్యమై, గాలి కలుషితమై, రాబోయే తరాల భవిష్యత్తు పూర్తిగా నాశనమవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సర్పంచ్ అన్నారు.ఒకవైపు పచ్చని పొలాలు, పాడిపశువులతో ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని.. మరోవైపు పొగలు కక్కుతున్న ఫ్యాక్టరీలు, చెత్త లారీల మయంగా మార్చవద్దంటూ గ్రామస్తులు చేస్తున్న ఆక్రందనలు చూసైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని ఇప్పటికైనా పాలకులు మొండివైఖరి వీడి సిద్ధాపూర్ గ్రామాన్ని కాపాడతారా,లేక ప్రజాప్రతినిధుల రాజీనామాలకు, తీవ్ర స్థాయి ప్రజా పోరాటానికి దారి తీస్తారా అనేది వేచి చూడాలని సర్పంచ్ అన్నారు.

## పిల్లలకు విద్య, క్రీడలు అవసరం: నీతా అంబానీ



రిలయన్స్ ఫౌండేషన్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్‌పర్సన్ ఽ వ్యవస్థాపకురాలు 'నీతా అంబానీ' విద్య, క్రీడలు ప్రతి చిన్నారి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనాలని ముంబై ఇండియన్ జట్టుకు వివరించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'అందరికీ విద్య, క్రీడలు' అనే కార్యక్రమంలో నీతా అంబానీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పేద, వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యతో పాటు క్రీడల్లో అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా.. వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు దాదాపు 20 వేల మంది నిరుపేద పిల్లలను ఆహ్వానించారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఈ మ్యాచ్ చిన్నారులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందించింది. క్రీడలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు భావన పెంచుతాయని నీతా అంబానీ పేర్కొన్నారు.

## వాటర్ పైప్ లైన్ పనులు పరిశీలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 24 (ప్రజాజ్యోతి):** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లమ్మబండ ఎన్.టి.ఆర్ నగర్ కామన్ వద్ద పగిలిన వాటర్ పైప్ లైన్ మరమ్మత్తు పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా పగిలిన వాటర్ పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి అని అన్నారు. గత రెండు మూడు రోజుల నుండి త్రాగు నీరు కోసం ఇబ్బంది పడుతున్న కేటీఆర్ నగర్ కాలనీ మరియు జయ శంకర్ నగర్ కాలనీ లకు రేపటినుండి యధావిధిగా వాటర్ సప్లై అందుతుందని అన్నారు. అదేవిధంగా మెయిన్ రోడ్డు పై నిలిచిన నీరుని సిబ్బంది సహాయంతో క్లియర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ఖలీమ్, కటికరివి,గౌస్,శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి నృత్య ప్రదర్శన





**శేరిలింగంపల్లి, మే 24 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కూచిపూడి ఉదయ్ కృష్ణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, తాండవ నృత్యకారి, నామరామాయణం,ఒకపరి కొకపరి, రామాయణశబ్దం అంశాలను ఐశ్వర్య, తన్వి, ఆద్య, మహీరా, శ్రీనిక, జొశ్విక దేదీప్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. బెంగళూరు నుండి విచ్చేసిన నృత్యరంజని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గురువు శాంత కృష్ణ ఆధ్వర్యం లో భరతనాట్య ప్రదర్శనలో రామ చరితం నృత్య రూపకం ప్రదర్శించారు. వీరికి నందకుమార్ గాత్రసహకారం, కృష్ణ బాత్ వేణువు సహకారం, కార్తీక్ మృదంగ సహకారం, శ్రీకాంత్ రిథమ్ పాడ్ పై సహకారం అందించారు. అమూల్య,రిషిత, సహస్ర ,శ్రితి, శ్రావ్య,బృంద, భవ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి - ఓయూ సీఐ మహేష్

- అక్రమంగా పశువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు - సీఐ
- వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరం - సీఐ మహేష్




**హైదరాబాద్ మే 34 ( ప్రజా జ్యోతి ) :** ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని ఓయూ సీఐ మహేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు,లేదా డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే పలు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణా దారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.

## హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఏనుగు మల్లారెడ్డి





**ఉప్పల్, మే 24, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో ఆదివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో 45 ఓట్లు ఉండగా 13 ఓట్ల మెజారిటీతో ఏనుగు మల్లారెడ్డి సమీప ప్రత్యర్థి నవీన్ గౌడ్ (16 )పై మెజారిటీతో గెలుపొందారు అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని కాలనీవాసులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షునిగా గెల్పొందిన ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీలో గత 30 సంవత్సరాలుగా కాలనీ కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధి కొరకు పాటుపడతామని తెలిపారు. నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తమ విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ప్రోత్సాహకాలు

- విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి
- బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం మే 24 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన (టాపర్) విద్యార్థులకు, బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీలు కలిపి 197 మంది విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగింది. ఆదివారం ఉప్పరిగూడలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ ఎడ్మ మాధవ రెడ్డి, ఫౌండర్ ఆఫ్ ద మిషన్ సిఐ ఏడుకొండలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. అనంతరం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్ పూర్ మెట్ మండలలు మరియు ఇబ్రహీంపట్నం, అదిభట్ల తుర్కయాంజల్, పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివి టాపర్ గా నిలిచిన, ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులకు, ముఖ్య అతిథుల చేతుల మీదుగా, నగదు ప్రోత్సాహకాలతో పాటు, వారి తల్లిదండ్రులకు సన్మానం చేసి జ్ఞాపికను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు,

మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్.... ప్రేరణాత్మక సందేశం విద్యార్థుల యొక్క భవిష్యత్ కొరకు వారు పాటించవలసిన నైతిక విలువలను సమాజ పట్ల వారి బాధ్యతను గుర్తు చేసే విధంగా ఉంది, విద్యార్థులు సమాజం పట్ల దిక్సుచిగా వ్యవరించాలని తెలిపారు. నల్గొండ గద్దర్... గంజాయ్, డ్రగ్స్ కు వ్యతిరేకంగా చక్కటి పాటలు ద్వారా అందరిని అలరించారు, ద మిషన్ ఫౌండర్ ఏడుకొండలు... తన అమూల్యమైన సందేశంలో ప్రతి విద్యార్థి ఒక్క లక్ష్యాన్ని నిర్ధేశించుకొని, ఒక్క క్రమ పద్ధతిలో కష్టపడి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని తెలిపారు.

బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే దేశానికి వెన్నెముక లాంటివాళ్లని, ఎలాంటి సవాళ్లను అయిన అదిగేమించే శక్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే ఉంటుందని తెలిపారు. డ్రగ్స్, గంజాయ్ మరియు ఆన్ లైన్ గేమ్స్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని, తగినంత సమయం క్రీడలకు కేటాయించాలని చుట్టు ప్రక్కల వాళ్ళను కూడా డ్రగ్స్ కు వ్యతిరేకంగా జాగృతం చెయ్యాలని, గంజాయ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. సన్మానం పొందిన విద్యార్థులు మీ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చుదిద్దుకోవలని తెలిపారు. విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు తాను అండగా ఉంటానని అన్నారు.

**విద్యార్థులకు ప్రేరణత్మక కార్యక్రమం....**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విద్యార్థుల పట్ల ఎవరు చేపాట్టలేని ప్రేరణాత్మక కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, బూడిద రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హ్యాపీ సండేలో యోగా సందడి





- ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రజలకు అవగాహన
- మొయినాబాద్‌లో యోగా సెషన్ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్

**మొయినాబాద్, మే 24 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "హ్యాపీ సండే" కార్యక్రమం ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు మానసిక ప్రశాంతత కోసం ప్రత్యేక యోగా సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం సాధన చేశారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గుతుందని యోగా శిక్షకులు తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు హ్యాపీ సండే కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెడిసిటీ ఆసుపత్రి వైద్యుల చమత్కారం

- రెండు సంవత్సరాలుగా రోగికి ఇబ్బందులు
- మెడిసిటీ ఆస్పత్రి వైద్యంతో ఉపశమనం





**మేడ్చల్, మే 24 (ప్రజాజ్యోతి):** గత రెండు సంవత్సరాల క్రితం ఊపిరితిత్తుల్లో ఇరుక్కున్న ఎముకను అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించినట్లుగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ లో ఉన్న మెడిసిటీ ఆసుపత్రి నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసుపత్రి నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా రాజంపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన రామ నరసయ్య గత రెండు సంవత్సరాలుగా ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, విపరీతమైన దగ్గు సమస్యతో బాధపడుతున్నాడు. కాగా స్థానికంగా ఉన్న ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో రోగి తన బంధువుల ద్వారా మెడిసిటీ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాడు. ఈ సందర్భంగా పల్మనాలజీ హెడ్,ప్రొఫెసర్ డా.శైలజ నేతృత్వంలో ప్రొఫెసర్ డా.రామకృష్ణారెడ్డి,అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎ రాకేష్ రెడ్డిల వైద్య బృందం రోగికి పలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వారు రోగికి ఊపిరితిత్తులలో చిన్న ఎముక ముక్క చిక్కుకొన్నట్లు నిర్ధారించారు. కాగా ఇదే విషయమై డాక్టర్లు రోగిని విచారించగా గత రెండు సంవత్సరాల క్రితం తాను ఒక రోజు మాంసాహారం తిన్నానని ఆ మరుసటి రోజు నుండి ఈ సమస్య తలెత్తినట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో పల్మనాలజీ వైద్య బృందంతో పాటూ శస్త్ర చికిత్సలో నిపుణులైన సర్జన్స్ సహకారంతో ఊపిరితిత్తులలో రెండేళ్ల క్రితం ఇరుక్కొన్న ఎముక ముక్కను ఫ్లెక్సి బుల్ బ్రాంకో స్కోపి అనే పద్ధతి ద్వారా శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించినట్టు వైద్యులు తెలియజేశారు. దీంతో రోగి గత రెండేళ్ల నుండి పడుతున్న ఇబ్బందుల నుండి స్వాంతన పొందారు.

# పెట్రోల్ కష్టాలకు చెక్.. వచ్చేస్తోంది కొత్త కారు!

వియత్నాంకు చెందిన ఈవీ తయారీ సంస్థ విన్‌ఫాస్ట్.. భారతదేశంలో కొత్త తరం విన్‌ఫాస్ట్ ఎఫ్8 ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించింది. ఇది లేటెస్ట్ డిజైన్, అప్డేటెడ్ క్యాబిన్.. మెరుగైన టెక్నాలజీ వంటివి పొందుతుంది. కంపెనీ దీనికోసం మే 27 నుంచి బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు జులై నుంచి ప్రారంభమవుతాయి. విన్‌ఫాస్ట్ ఎఫ్8 మునుపటి మోడల్ కంటే కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. ఈ కారు ముందు భాగంలో వింగ్స్ ఆకారంలో ఉండే ఎల్ఈడీ డీఆర్ఎల్, వీ షేప్ లైటింగ్ ఎలిమెంట్‌తో అనుసంధానమై ఉంటాయి. దీనితో పాటు పెద్ద గ్లాస్-బ్లాక్ ఫేషియా కూడా ఉంటుంది. బంపర్‌లో పెద్ద ఎయిర్ ఛానెల్స్ కూడా ఉన్నాయి, ఇవి ఏరోడైనమిక్ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సైడ్ ప్రొఫైల్ విషయానికి వస్తే.. ఇక్కడ 19 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. కాబట్టి ఇది మరింత స్పోర్టీ లుక్ అందిస్తుంది. వెనుక డిజైన్‌ను కూడా కనెక్టెడ్ ఎ-ఆకారపు ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్ ఉన్నాయి. విన్‌ఫాస్ట్ ఎఫ్8 పూర్తిగా కొత్త డిజైన్ క్యాబిన్‌ను పొందుతుంది. డాష్‌బోర్డ్‌లో 12.9 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటుంది. డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే ఉంది. ఈ కారు కొత్త టూ-స్పోక్ స్టీరింగ్ వీల్, స్టీరింగ్-కాలమ్‌పై అమర్చిన గేర్ సెలెక్టర్‌ను కూడా పొందుతుంది. ఎయిర్ ప్యూరిఫికేషన్‌తో కూడిన డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, మెమరీ ఫంక్షన్‌తో కూడిన పవర్డ్ ఫ్రంట్ సీట్లు, రిక్లైనింగ్ రియర్ సీట్లు, వైర్‌లెస్ కనెక్టెడ్ టెక్, వాయిస్ అసిస్టెంట్ సపోర్ట్, మరియు 8-స్పీకర్ ఆడియో సిస్టమ్ వంటి ఫీచర్స్ ఎన్నో ఇందులో ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలో ఏడీఏఎస్ ఫీచర్లు, బ్లైండ్ స్పాట్ మానిటరింగ్, హైవే అసిస్ట్, 360 డిగ్రీ కెమెరా సెటప్ కూడా ఉన్నాయి. ఈ కారులో 60.13 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది ఒక ఫుల్ ఛార్జితో 500 కిమీ రేంజ్ అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. ఇందులో ఎలక్ట్రిక్ మోటారు.. 228 హార్స్ పవర్, 330 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. అయితే సంస్థ ఈ కారు ధరలను త్వరలోనే వెల్లడించనుంది.



## "మీ సురక్ష" కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ





**అల్వాల్, మే 24: ప్రజా జ్యోతి :** అల్వాల్ ప్రాంతంలో ఉన్న ఆర్కే అపార్ట్‌మెంట్స్ & గేటెడ్ కమ్యూనిటీలో "మీ సురక్ష" కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు కాలనీ నివాసులకు భద్రతా పరమైన పలు ముఖ్య సూచనలు చేశారు. ముఖ్యంగా ఇంటి అద్దెదారులు, ఇంటి పనివారు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు మరియు ఇతర సహాయక సిబ్బంది వివరాలను తప్పనిసరిగా పోలీస్ వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. అలాగే సేవకుల ద్వారా జరిగే చోరీలు, ఇళ్లలో చోరీలు, వృద్ధులు, మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అపరిచితులపై అప్రమత్తంగా ఉండటం, సీసీ కెమెరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ఏసీపీ, అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో ప్రశాంత్, సెక్టార్ ఎస్ఐ మరియు అల్వాల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కాలనీ వాసులు పోలీసుల చర్యలను అభినందిస్తూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## బోయిన్‌పల్లిలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో చోరీ

. హుండీలోని నగదు అపహరణ.. సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు

**బోయిన్ పల్లి,మే 24.(ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి లోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ లో తెల్లవారుజామున చోరీ ఘటన చోటుచేసుకుంది.గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి చొరబడి హుండీలోని నగదును అపహరించినట్లు సమాచారం.దొంగ హుండీలోని డబ్బును తీసుకున్న అనంతరం, అనుమానం రాకుండా హుండీని తిరిగి యథాస్థానంలో ఉంచి అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది.ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు హుండీ పరిశీలించగా నగదు మాయం అయిన విషయం గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఆలయ నిర్వాహకుల అంచనా ప్రకారం హుండీలో సుమారు రూ.50 వేల వరకు నగదు ఉన్నట్లు తెలిపారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుడిని గుర్తించే పనిలో ఉన్నారు.

## చేయి చేయి కలిపి అందరం సమైక్యంగా హిందూ ధర్మ స్థాపనకు కృషి చెయ్యాలి

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్
- ముఖ్య అతిథి శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి
- రేపు కొత్తూరు మున్సిపాలిటీలో హిందూ మహాసమ్మేళనం
- అందరూ తప్పకుండా పాల్గొనాలి



**కొత్తూర్ మే 24 (ప్రజా జ్యోతి):** చేయి చేయి కలిపి అందరం సమైక్యంగా హిందూ ధర్మ స్థాపనకు కృషి చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. రేపు కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పెంజర్ల రోడ్ బండారి గ్రౌండ్లో హిందూ మహా సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తరలిరావలసిందిగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందువులను చైతన్య పరిచి,శక్తివంతం చేయడం, సాంస్కృతిక పునరుజ్జీవనం చేయడానికి అని ఆయన అన్నారు.

## రక్తదానం...ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 24(ప్రజా జ్యోతి ):** జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ ఎన్సీఎల్ సువేల సుకేతన్ విల్లాస్ లో లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న వారికి, తలసేమియా బాధితులకు ఎంతగానో ఉపయోగపడే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ బృందానికి నా అభినందనలు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి అభినందిస్తూ ఎమ్మెల్యే ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రావు, ఉప్పల రమేష్, విశ్వనాథ రాజు, నరేందర్ రెడ్డి, మధు, లయన్స్ క్లబ్ కొంపల్లి లైవ్ స్పేసెస్ సభ్యులు చిల్లా రాము, పసుపులేటి కృష్ణమూర్తి, రాజేష్, విక్రమ్, హర హరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాలో మహిళా వారోత్సవాలు

- ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి





**ఇబ్రహీంపట్నం మే 24 ప్రజాజ్యోతి:** మేడి నుంచి ఈనెల 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పోషకాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై నేటి నుంచి ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, థీమ్ నోడల్ అధికారులు, తహసిల్దార్ లు , ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారత, అంగన్‌వాడీ సేవల బలోపేతం, మహిళల భద్రత, బాలికల అభివృద్ధి, వృద్ధ మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మే 25న సంఘాల కోసం నిర్మించనున్న IMS భవనాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అదే రోజు పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభోత్సవాలు, కొత్త భవనాలకు శంకుస్థాపనలు చేపట్టాలని సూచించారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలతో ప్రదర్శనలు, వంటల పోటీలు నిర్వహించి పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

మే 26న మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు కల్పించే లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు "బాల్య వివాహ రహిత తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక ప్రచారం, హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098 ప్రచారం, గ్రామ పంచాయతీ తీర్మానాల ప్రదర్శన చేపట్టాలని ఆదేశించారు.

మే 27న మహిళా సంఘాల ఆదాయ వనరుల పెంపు కోసం సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. మండల సమాఖ్యలు, ఏరియా లెవల్ ఫెడరేషన్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించి వివిధ పథకాల పురోగతిని సమీక్షించాలని సూచించారు. అలాగే ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రతకు సంబంధించినుూూూ చట్టంపై అవగాహన సదస్సులు, అంతర్గత కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు, రాష్ట్రవ-దీశీఇ పోర్టల్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు.

మే 29న మహిళా సంఘాలకు రుణమేళాలు, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, పౌల్ట్రీ యూనిట్లు, వ్యవసాయ మరియు స్వయం ఉపాధి పథకాల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. మిగిలిన అర్హ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, బాలికలను సంఘాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధ మహిళా సంఘాలతో పరస్పర సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మే 30న ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యత సాధించిన మహిళలను సన్మానించనున్నారు. స్నేహ బాలికల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. "అమ్మ మాట -- అంగన్‌వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా పిల్లల నమోదు, యూనిఫామ్‌ల పంపిణీ, విద్యారంభ ధృవపత్రాల జారీ, అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది అన్ని కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం గా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, పిడి డిఆర్డిఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు, థీమ్ నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కేంద్రంగా ఉగ్ర కుట్రకు స్కెచ్?

- హైదరాబాద్ శివారులో ఉగ్రవాద లింకుల కలకలం!
- మేడ్చల్‌లో యూపీ యువకుడి అరెస్ట్
- డమ్మీ పిస్టల్స్ స్వాధీనం
- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నిత్యం సంభాషణలు
- పోలీసుల చేతిలో ఉగ్ర కుట్ర సాక్ష్యాధారాలు



**మేడ్చల్, మే 24 (ప్రజజ్యోతి):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముబారక్ రెస్టారెంట్లో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువకుడిని దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు కలిగి ఉన్నాడనే పక్కా సమాచారంతో మేడ్చల్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రెండు డమ్మీ పిస్టల్స్ సహా కీలక ఆధారాలు ఉన్న మొబైల్ ఫోన్‌ను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘాజియాబాద్‌కు చెందిన జయీద్ ఖాన్ అనే యువకుడు మేడ్చల్‌లోని ముబారక్ హోటల్ లో పనిచేస్తున్నాడు. అయితే, ఇతనికి పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ మద్దతు ఉన్న ఒక వ్యవస్థీకృత నేర ముఠాతో కలవాలనే బలమైన కోరిక ఉన్నట్లు విచారణలో తేలిందని పోలీసు అధికారులు తెలిపారు. సదరు ముఠా సభ్యుల ద్వారా ఎలాగైనా ఆయుధాన్ని సమకూర్చుకోవాలని జయీద్ ఖాన్ తీవ్రంగా ప్రయత్నించాడని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

**ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నిత్యం సంభాషణలు :**
దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ముఠా అని, వారికి సహాయం చేయడం వల్ల దేశ భద్రతకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని, ఇరుకున పడుతామని తెలిసికూడా తెలిసి కూడా జయీద్ ఖాన్ ఈ ముఠాతో సంబంధాలు కొనసాగించాడు. ఇన్‌స్టాగ్రామ్ సామాజిక మాధ్యమం ద్వారా సదరు ముఠా సభ్యులతో నిరంతరం చాటింగ్, వీడియో కాల్ సంభాషణలో మాట్లాడుతూ.. టచ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ పోలీసులు ముబారక్ రెస్టారెంట్‌పై దాడి చేసి జయీద్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పంచుల సమక్షంలో నిందితుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న కీలక సాక్ష్యాలు బయటపడినట్లు తెలుస్తోంది.

**పోలీసుల చేతిలో సాక్ష్యాదారాలు:**
నిందితుడి ఫోన్‌ను పరిశీలించగా.. దేశ వ్యతిరేక ముఠాతో జరిపిన ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, వాట్సాప్ చాట్‌లు, వాయిస్ కాల్స్ రికార్డింగ్‌లు, స్క్రీన్ షాట్లు లభ్యమయ్యాయి. భయాందోళనలు సృష్టించేందుకు నిందితుడు దాచి ఉంచిన రెండు నకిలీ పిస్టల్స్‌ను పోలీసులు నిందితుడి అరెస్టు సమయంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా ? దేశంలో ఎక్కడైనా విధ్వంసానికి ప్లాన్ చేశారా ? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని మరింత లోతుగా విచారిస్తున్నారు. ఆదివారం నిందితుడు జాయిద్ ఖాన్ ను రిమాండ్ కు తరలించారు.

## సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేకు ఆహ్వానం

- మండల విద్యాధికారి ఎస్. మహిపాల్ రెడ్డి



**యాలాల (మే 24) : ప్రజా జ్యోతి :** తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్‌పీహెచ్‌ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్. మహిపాల్ రెడ్డి, స్థానిక ప్రధానోపాధ్యాయులు జి. సిద్రమేశ్వర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రతిభాభివృద్ధికి కృషి చేస్తున్న తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు.

సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వారి నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. నేడు యాలాల బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా మండల విద్యాధికారి మరియు పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నట్లు తెలిపారు.

## చెన్నారం గ్రామంలో నీటి సమస్యను పరిష్కరిస్తున్న సర్పంచ్ సోలిపురం నవీన పవన్ రెడ్డి

సొంత వ్యవసాయ బోరుబావి నుంచి గ్రామానికి నీటి సరఫరా





**యాలాల : (మే 24) ప్రజా జ్యోతి :** మండలం పరిధిలోని చెన్నారం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ సోలిపురం నవీన పవన్ రెడ్డి ముందుకొచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన తన సొంత వ్యవసాయ బోరుబావి నుంచి గ్రామానికి తాగునీటిని సరఫరా చేస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. వేసవి తీవ్రత పెరగడంతో గ్రామంలోని పలుచోట్ల నీటి కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సర్పంచ్ వెంటనే స్పందించి తన వ్యక్తిగత బోరుబావి నీటిని పైపులైన్ ద్వారా గ్రామానికి అందించే ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలు సర్పంచ్ సేవలను అభినందిస్తూ, అత్యవసర సమయంలో ముందుకు వచ్చి సహాయం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలబడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కూడా చర్యలు తీసుకుంటున్నామని, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

# అమృత్ పేరిట అక్రమ దందా!



మంచిర్యాల : చెరువుల పునరుద్ధరణకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకం మంచిర్యాల జిల్లాలో అక్రమార్కులకు వరంగా మారింది. మంచిర్యాల జిల్లాలో ఏడు చెరువులు, ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు చెరువులను ఎంపిక చేయగా, నస్పూర్ పెద్ద చెరువులో ఎలాంటి వర్క్ ఆర్డర్లు లేకుండానే పనులు చేపట్టడం విమర్శలకు తావిస్తున్నది.

**అక్రమాలకు తెరలేపిన సబ్ కాంట్రాక్టర్**

రాష్ట్రవ్యాప్తంగా 43 చెరువుల పునరుద్ధరణకు అమృత్ 2.0 కింద నిధులు మంజూరయ్యాయి. మొత్తం పనులన్నీ సీఎం రేవంత్‌రెడ్డి బంధువుల కంపెనీకే అప్పగించినట్లు తెలుస్తున్నది. ఆ కంపెనీ మంచిర్యాల జిల్లా లో చేస్తున్న పనులను సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో న స్పూర్ పెద్ద చెరువు పునరుద్ధరణ పనులను దక్కించుకున్న ఓ సబ్ కాంట్రాక్టర్ అక్రమాలకు తెరలేపారు. రూ.3.14 కోట్లతో చేపట్టిన పనుల్లో చెరువు కట్ట బలోపేతానికి సంబంధించి మట్టి ప నులు ఇటీవల చేపట్టారు. చెరువు కట్టలో 765 మీటర్లను ఎంపిక చేసుకొని పనులు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు చెరువులోని మట్టి తీసి కట్టకు పోసి, దాన్ని బలోపేతం చేయాలి. ఇందుకు సంబంధించి కట్టకు మట్టి పోసే పనులు దాదాపు 10 రోజుల క్రితమే పూర్తయ్యాయి. కానీ, సబ్ కాంట్రాక్టర్ అమృత్ 2.0 పనుల పేరుతో చెరువులోని మట్టి తీసి బహిరంగ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. అర్ధరాత్రి 10 గంటలకు మొదలుపెట్టి ఉదయం 3 గంటల దాకా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని చెరువు బయటికి తెచ్చి పక్కనే ఉన్న ఓ వెంచర్‌లో డంప్ చేస్తున్నాడు. అక్కడి నుంచి రోజూ తెల్లవారుజామునే లారీల్లో ఆ మట్టిని బహిరంగ మార్కెట్‌లోకి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దాదాపు 10 రోజులుగా యథేచ్ఛగా ఇలా మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా... అడిగే నాథుడే లేకుండా పోయాడు. మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని తెలిసి శుక్రవారం అర్ధరాత్రి 'నమస్తే తెలంగాణ' చెరువును సందర్శించగా.. దాదాపు పది ట్రాక్టర్లతో మట్టిని తోడి, ట్రిప్పుల కొద్ది మట్టిని తెచ్చి పక్కనున్న వెంచర్‌లో డంప్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి.

**చెరువు కట్టనే తొలగించిన కాంట్రాక్టర్**

చెరువు పునరుద్ధరణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్, దాని కట్ట బలోపేతానికి సంబంధించిన పనులు చేయాలి కానీ.. సదరు కాంట్రాక్టర్ ట్రాక్టర్లు చెరువు నుంచి బయటికి వచ్చేందుకు వీలుగా ఉన్న కట్టను తొలగించారు. ఇంత చేసినా ఇరిగేషన్ అధికారులు గానీ, ప్రస్తుతం పనులు చేయిస్తున్న పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులకుగానీ అది కనిపించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోజూ లక్షల రూపాయాల విలువైన మట్టిన ఓ కాంట్రాక్టర్ దోచుకుపోతుంటే, అది కూడా చెరువు కట్టను తొలగించి మరీ మట్టి అక్రమ రవాణా చేస్తుంటే అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలాబేమి టన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, ఈ పనుల విషయంలో అధికారుల వ్యవహారశైలి సైతం అనుమానాలకు తావిస్తున్నది. ఏ పనైనా కాంట్రాక్టర్‌కు అప్పగించాక వర్క్ ఆర్డర్ అంటూ ఉండాలి. కానీ ఈ పనులకు ఇంకా వర్క్ ఆర్డర్ రాలేదని, మోడల్ వర్క్‌లో భాగంగా ఈ పనులు చేయిస్తున్నామంటూ ఉన్నతాధికారులే చెబుతున్నారు. ఎలాంటి గవర్నమెంట్ ఆర్డర్ రాకుండానే మట్టి పనులు ఎలా చేశారు, దానికి అధికారులు ఎలా అనుమతించారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ అధికారుల అనుమతులతోనే పనులు జరిగాయనుకున్నా అక్రమ మట్టి రవాణా చేసి కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్‌లోని నిబంధనలను ఉల్లగించారు. ఇలా చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది వర్క్ ఆర్డర్‌లో ఉంటుంది. కానీ, ఇప్పుడు అలాంటి వర్క్ ఆర్డర్ ఏదీ రాలేదని అధికారులు చెబుతుండడం విమర్శలకు తావిస్తున్నది. ఇటు ఇరిగేషన్ అధికారులేమో ఆ పనులు పబ్లిక్ హెల్త్‌కు అప్పగించామని, మాకు సంబంధం లేదని చెబుతుంటే, అటు పబ్లిక్ హెల్త్ అధికారులేమో పది రోజుల క్రితమే మా పనులు అయిపోయాయని కాంట్రాక్టర్ తరలిస్తున్న మట్టికి మాకు ఎలాంటి సంబంధం లేదంటూ చెబుతున్నారు. ఇలా రెండు శాఖల అధికారులు ఎవరికి వారు తప్పించుకునే సమాధా నాలు చెబుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మట్టి రవాణా చేసిన సబ్ కాంట్రాక్టర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థపైనా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తున్నది.

**ఎమ్మెల్యే, అధికారులు చెప్తేనే చేస్తున్నా..**

మట్టి అక్రమ రవాణా చేస్తూ అడ్డంగా దొరికిన కాంట్రాక్టర్ 'నమస్తే తెలంగాణ' వచ్చిన విషయం తెలుసుకొని హుటాహుటిన చెరువు వద్దకు వచ్చారు. అమృత్ 2.0 పనుల కోసం మట్టి తవ్వుతున్నామని చెప్పారు. నిబంధనల ప్రకారం ఉదయం వేళ కదా పని చేయాల్సింది. ఇంత అర్ధరాత్రి ఎందుకు మట్టి తీస్తున్నారు. ఒకవేళ మీరు కట్ట పనుల కోసం మట్టి తీస్తే చెరువు దాటి పోవడానికి లేదు. అలాంటిది చెరువులో మట్టి తెచ్చి ఓ ప్రైవేట్ వెం చర్‌లో ఎందుకు పోస్తున్నారని ప్రశ్నించగా, రాత్రి ట్రాక్టర్లు నడిపేందుకు డీఈ అనుమతి ఇచ్చారని.. ఉదయం తీసుకెళ్లి మళ్లీ కట్టకు మట్టి పోస్తా మంటూ పొంతన లేని సమాధానాలు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, కార్పొ రేటర్లు ఇందిరమ్మ ఇండ్లకు మట్టి పోయ మని.. చెబితే తీసుకెళ్లి పోస్తున్నా మంటూ బుకాయించారు. నిబంధనల ప్రకారం చెరు వులో మట్టి తీస్తే అది కట్టకే పోయాలి. కానీ, చెరువు దాటుకొని మట్టి రావడానికి లేదు. ఇలా తెచ్చి డంపులుగా పోసిన మట్టిని లారీల్లో బహి రంగ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానికులు చెబు తున్నారు. రాత్రి వేళ ట్రాక్టర్లు నడుపుతున్న వారిలో అనేక మంది 15 సంవత్సరాల లోపు పిల్లలనీ, వారికి ఎవరికి లైసెన్సులు కూడా లేవని, ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నిస్తు న్నారు. స్థానికంగా ఓ కార్పొరేటర్ మేనమామగా ఉన్న సదరు కాంట్రాక్ట ర్ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తూ, ఇష్టారాజ్యంగా మట్టి అక్ర మ రవాణా చేస్తున్నారంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఆ కార్పొ రేటర్ పేరు, ఎమ్మెల్యే పేరు చెప్పి దందా నడిపిస్తున్నాడని వాపోతున్నారు.

**పది రోజుల క్రితమే పనులైపోయాయి**

నస్పూర్ చెరువు కట్టపై అమృత్ 2.0 కింద చేయాల్సిన పనులు 10 రోజుల క్రితమే పూర్తయ్యాయి. ఇప్పుడు కాంట్రాక్టర్ ఎందుకు మట్టి తరలిస్తున్నారో మాకు తెలియదు. చెరువు నుంచి మట్టి బయటికి తెచ్చేందుకు ఎలాంటి అనుమతులు లేవు. అక్రమ మట్టి రవాణా చేసినందుకు కాంట్రాక్టర్‌పై పోలీస్ కేసు నమోదు చేస్తామన్నారు. వర్క్ ఆర్డర్లు మాకు ఇంకా రాలేదు. కాంట్రాక్ట్ సంస్థపైనే కేసు నమోదు చేస్తాం. సబ్ కాంట్రాక్టర్‌తో మాకు సంబంధం లేదు. వర్క్ ఆర్డర్ వచ్చాక దాన్ని అనుసరించి ఎలాంటి చర్యలు తీసుకోవాలో పరిశీలించి ఆ మేరకు చర్యలు తీసుకుంటాం.

## డిప్యూటేషన్‌పై యాలాల నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన గాయత్రి



యాలాల్, (మే 24 ) ప్రజా జ్యోతి: డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారి గాయత్రి యాలాల్ మండల నూతన ఎమ్మార్వోగా శనివారం బాధ్యతలు స్వీకరించారు.మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది సమక్షంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించేందుకు అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొందుర్గు--పరిగి ప్రాజెక్టుకు రూ.587 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కృషి ఫలించిందని ప్రజల హర్షం



పరిగి, మే 24 (ప్రజాజ్యోతి): పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు నిన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గత ఫిబ్రవరిలో పరిగి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన అనుమతులు త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పలుమార్లు కలిసి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రాజెక్టు పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చేసిన నిరంతర కృషి ఫలితంగానే రూ.587 కోట్ల నిధులు మంజూరయ్యాయని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ సాగునీటి అవసరాలు తీరడంతో పాటు రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ద

## డంపింగ్ యార్డ్ హఠావో... సిద్ధాపూర్ బచావో

- ముక్తకంఠంతో గళమెత్తిన గ్రామాలు
- ఉపాధి వస్తుందని భూములిస్తే.. ప్రాణాలు తీస్తారా..!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. ఒక్కసారి ఆలోచించండి
- సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ వద్దంటూ ఏకమవుతున్న గ్రామాలు



కొత్తూర్ మే 24 (ప్రజా జ్యోతి) అభివృద్ధి చెందుతుంది.. ఇండస్ట్రీస్ వస్తాయి.. మా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని నమ్మి గుండె నిండా ఆశలతో భూములు త్యాగం చేశాం. కానీ, ఇప్పుడు మా ఊరి పొలిమేరల్లో డంపింగ్ యార్డ్ పెట్టి మా ప్రాణాలు తీస్తామంటే ఊరుకోం. డంపింగ్ యార్డే పెట్టాలనుకుంటే మా ప్రాణాలు పోయినా భూములు ఇచ్చేవాళ్లం కాదు అంటూ సిద్ధాపూర్ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ముక్తకంఠంతో ఆవేదన వ్యక్తం చేశారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు చుట్టుపక్కల పల్లెలన్నీ కదలివచ్చి భారీ ఎత్తున నిరసన తెలిపాయి. తమ ప్రాంతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మానస పుత్రిక అయిన 'ఫ్యూచర్ సిటీ'కి కూతవేటు దూరంలో ఉందని.. తాము కూడా ఫ్యూచర్ సిటీలో భాగమేనని స్థానికులు గుర్తుచేశారు. ముఖ్యమంత్రి గారు కలలుగన్న ఫ్యూచర్ సిటీ పక్కనే డంపింగ్ యార్డ్ పెడితే, దానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. జవహర్‌నగర్ ప్రజలు అనుభవిస్తున్న నరకాన్ని మేము కళ్లారా చూస్తున్నాం. ఇక్కడ డంపింగ్ యార్డ్ వస్తే మా నీరు, భూమి, గాలి అన్నీ కలుషితమై మనుషులతో పాటు జీవరాశులు అంతరించిపోతాయి. రైతు బిడ్డ అయిన ముఖ్యమంత్రి గారు మా రైతుల బాధను అర్థం చేసుకోవాలి" అని గ్రామస్తులు చేతులు జోడించి వేడుకున్నారు. అధికారిక ప్రకటన రాకపోయినా, పత్రికల్లో వస్తున్న వార్తలు మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మా ప్రాంతానికి ఇండస్ట్రీస్ వస్తే రెండు చేతులా ఆహ్వానిస్తాం, పూర్తి సహకారం అందిస్తాం. కానీ, సర్వనాశనం చేసే డంపింగ్ యార్డ్ వస్తే మాత్రం ప్రాణాలర్పించైనా అడ్డుకుంటాం.పార్టీలు, రాజకీయాలు పక్కనపెట్టి.. ప్రజల కోసమే తామంతా ఏకమయ్యామని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకునే వరకు ఎంతటి పోరాటానికైనా వెనకాడబోమని స్థానిక నేతలు హెచ్చరించారు.ఈ గందరగోళ పరిస్థితులపై జిల్లా కలెక్టర్ గానీ, లేదా సంబంధిత శాఖల మంత్రి గానీ స్పందించి తమకు అధికారికంగా భరోసా ఇవ్వాలని సిద్ధాపూర్ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో, పల్లెలన్నీ కదలి ముఖ్యమంత్రి వద్దకే వెళ్లి తమ బాధను చెప్పుకుంటామని వారు స్పష్టం చేశారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. త్వరలోనే అమెరికా బృందం భారత్‌కు రాబోతోందని వెల్లడించారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందని, 140 కోట్ల భారతీయుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. "రక్షణ, భద్రతా సహకారం విషయానికి వస్తే, 10 ఏళ్ల ప్రధాన రక్షణ భాగస్వామ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ఇటీవల పునరుద్ధరించాం. సమగ్రమైన జలాంతర్గత

# ధాన్యం కొనుగోళ్లలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం



ధర్మారం : రాష్ట్ర ప్రభుత్వం ఈ యాసంగి సీజన్లో రైతులు పండించిన వరి, మక్క ఇతర ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని కరీంనగర్-రాయపట్నం రహదారిపై ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై నిరసిస్తూ రైతులకు మద్దతు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. వరి ధాన్యం రోడ్డుమీద పోసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఆందోళన కార్యక్రమానికి హాజరైన ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన గుర్తు చేశారు. తాను సైతం ధర్మపురి నియోజకవర్గంలో తిరిగి కొనుగోలు కేంద్రాలలో పర్యటించి రైతులకు వారికి అన్ని విధాలుగా అండగా నిలబడి ధాన్యం కొనుగోలు చేయించామని అన్నారు. కానీ ఈ సారి మాత్రం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైనట్లు ఆయన ధ్వజమెత్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి కాగా ఇప్పటివరకు సగం ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన చెప్పుకొచ్చారు. జగిత్యాల జిల్లాకు ఇన్చార్జిగా ఉన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు ఈశ్వర్ ఆరోపించారు. క్వింటాల్ ధాన్యం తూకంలో 7-8 కిలోల తరుగు తీయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆయన ఆరోపించారు. ఒక్కో లారీ లోడ్ కు రైతులు సుమారు రూ. 8 వేలు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతీ చిన్నదానికి రైతులను పక్కదారి పట్టించి లక్ష్మణ్ కుమార్ ఆందోళన చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ధాన్యం కటింగ్ వచ్చిన సొమ్ము ఏమవుతుందని ఆ రోజు లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారని అదే ఇప్పుడు కటింగ్ అవుతున్న సొమ్ము లక్ష్మణ్ కుమార్ జేబులోకి వెళుతుందా.. అని ఈశ్వర్ ప్రశ్నించారు. రైతులకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో తీవ్రమైన జాప్యం జరిగి రైతులకు నష్టం వాటిలోతున్నది వాస్తవమే కానీ జగిత్యాల జిల్లాలో మాత్రం కటింగ్ పేరా విపరీతమైన దోపిడీ జరుగుతుందని ఆ విషయం కొనుగోలు కేంద్రాలకు లక్ష్మణ్ కుమార్ వచ్చి పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన వివరించారు. ఇంట్లో ఉండి అంతా బాగానే ఉందని ప్రకటించే లక్ష్మణ్ కుమార్ కు దాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవగాహన లేదని ఆయన ఎద్దేవా చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు జరుగుతున్న విషయాన్ని తాను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని కేంద్రాలకు వచ్చే దమ్ము ధైర్యం లక్ష్మణ్ కుమార్ కు ఉందా అని ఈశ్వర్ సవాల్ విసిరారు. మాటిమాటికి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడిలో తడి బట్టలతో స్నానం చేస్తానని ప్రకటించే లక్ష్మణ్ కుమార్ ఒక్కసారి కొనుగోలు కేంద్రాలకు వచ్చి రైతులకు జరుగుతున్న నష్టం తెలుసుకోవాలని ఆయన సూచించారు. కేవలం కాన్వాయ్ ముందు నాలుగు కార్లు, వెనుక నాలుగు కార్లతో లక్ష్మణ్ కుమార్ ఒకవైపు, అతడిని అనుసరిస్తున్న కార్యకర్తలు మాత్రమే ఆనందంగా ఉన్నారని, రైతులు మాత్రం ఆనందంగా లేరని ఆయన పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేయని వాగ్దానం లేదని, ఆడని అబద్ధం లేదని అబద్దానికి కేరాఫ్ లక్ష్మణ్ కుమార్ అని ఈశ్వర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ లో సెటిల్మెంట్లు చేయడం ముఖ్యం కాదని ఇక్కడే రైతుల కష్టాలు తీర్చడంలో శ్రద్ధ వహించాలని ఆయన లక్ష్మణ్ కుమార్ కు హితవు పలికారు. వర్షాలు వస్తే కేంద్రాలలో కొనుగోలు చేయకుండా ఉన్న ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటి అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . ఇప్పటికే ఎంతోమంది రైతులు దాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధాన్యాన్ని ఆగ్రహంతో కాల్చి వేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి చిత్తశుద్ధిని చాటాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఉండి ధాన్యం కొనుగోలు చేసేదాకా పోరాటం చేస్తామని ఈశ్వర్ స్పష్టం చేశారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో ఏమి అభివృద్ధి చేశావని నీ కార్యకర్తలతో రీల్స్ చేయిస్తున్నవని ఆయన ప్రశ్నించారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేకపోవడంతో ప్రజల మధ్య నుంచి లక్ష్మణ్ కుమార్ తప్పించుకొని తిరుగుతున్నాడని ఈశ్వర్ ఆరోపించారు. ఇకనైనా లక్ష్మణ్ కుమార్ అబద్ధపు మాటలు మాయ మాటలు చెప్పడం మానుకోవాలని ఈశ్వర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ తాజా మాజీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచులు మోతే కనకయ్య, మంద శ్రీనివాస్, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, పార్టీ నాయకులు పూస్కురు రామారావు, పాకాల రాజయ్య, తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, నాడెం శ్రీనివాస్, నేరెళ్ల చిన్న లచ్చయ్య, కూరపాటి శ్రీనివాస్, ఎగ్గేల స్వామి, దొనికేని తిరుపతి, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, రెడపాక శ్రీనివాస్, దేవి రాజేందర్, ఆవుల సత్యం, బద్దం రవీందర్ రెడ్డి, దేవి రాజారాం, గంధం తిరుపతి, నార ప్రేమ్ సాగర్, సంకసాని సతీష్ రెడ్డి ,గుజ్జేటి కనకలక్ష్మి, దేవి రేణుక ,మార్క సంధ్య , సంధినేని కొమురయ్య, జనగామ అంజయ్య, పంజాల శ్రీనివాస్, బొడ్డు రాములు, సత్తయ్య, ఎండి రహీం, బొడ్డు రమేష్, బొలిశెట్టి సుధాకర్, బరుపటి చిలుకయ్య, గాండ్ల నరసయ్య, బండి సురేష్, పల్లె అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com